## 3 గంటల కరెంట్ ఏం సరిపోతది?



ములుగు రూరల్, నవంబర్ 20 : నా పేరు కాసర్ల భిక్షపతి, బండారుపల్లిలో నాకు మూడెకరాల భూమి ఉన్నది. నేను 1983లో ఇంటర్మీడియట్ బైపీసీ చదివి వ్యవసాయం చేసుకుంటున్న. ఇప్పుడు 24 గంటల కరెంట్ రానేబట్టే. మళ్ల ఈ మూడు గంటల కరెంట్ ఏంది. అది ఏం సరిపోతది? కేసీఆర్ మనకు చేసిన అన్యాయం ఏమున్నది. పింఛన్లు, 24 గంటల కరెంట్, భూములున్న రైతులకు పైసలు ఇయ్యనే బట్టే. 3 గంటల కరెంట్ ఇచ్చి 10 హెచ్‌పీ మోటర్లు పెడుతామంటే అందరికి ఎల్లుబాటు ఉండద్దా. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మేంత బుద్ధితక్కువోళ్లు ఎవరూ లేరు. తెలంగాణ అచ్చినంక భూముల రేట్లు బాగా పెరిగినయ్. కేసీఆర్ అందరికి మంచే చేస్తుండు.

**- కాసర్ల భిక్షపతి, రైతు, బండారుపల్లి, ములుగు మండలం.**

## నెగళ్లు పెట్టుకొని ఎదురుచూసేది



ఏటూరునాగారం, నవంబర్ 20 : తెలంగాణ రాకముందు తోట దగ్గర రాత్రి పూట నలుగురం కలిసి రెండు గంటల కరెంట్ కోసం నెగళ్లు (మంట) పెట్టుకుని ఎదురు చూసేది. రాత్రి రెండు గంటలు ఇస్తే.. పగలు మూడు గంటలు అచ్చేది. గంట, రెండు గంటలు కాగానే కరెంటు పోయేది. దీంతో మూడు రోజులకో సారి మోటర్లు కాలిపోయేటివి. మిర్చి తోట తడవక సాగు ఎందుకు చేసినంరా అనిపించేది. ఇప్పుడు ఆ బాధ పోయింది. 24 గంటలు కరెంటు పోకుండా ఉంటుంది. ఇష్టం వచ్చినపుడు మోటర్లేసుకుంటూ ఆరెకరాల మిర్చి సాగుచేసుకుంటున్న. మూడు గంటలు కరెంటు ఇస్తే దేనికి సరిపోతది. వ్యవసాయం చేసేటోనికి కరెంటు సంగతి తెలుస్తది.

**- కాట లక్ష్మీనర్సయ్య, రైతు , రామన్నగూడెం**





ములుగు రూరల్ : ఎమ్మెల్సీ పోచంపల్లితో మెకానిక్ యూనియన్ సభ్యులు



గోవిందరావుపేట : సమ్మారావు సమక్షంలో చేరిన రెడ్డి సంఘం సభ్యులు



వెంకటాపూర్ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్

# బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

- **ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి..**
- **ఆహ్వానించిన పోచంపల్లి, కాకులమర్రి, సమ్మారావు**

ఏటూరునాగారం, నవంబర్ 20 : ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్‌ఎస్‌లోకి చేరికలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుతున్నారు. ఇందులో భాగంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐదు, ఆరు వార్డులకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు ఆధ్వర్యంలో సోమవారం సుమారు వంద మంది గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహారావు మాట్లాడుతూ ఏ పార్టీతో కూడా అభివృద్ధి జరగదని, కేవలం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఊహించని మెజార్టీతో నాగజ్యోతిని గెలిపించాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన జాడి హరిబాబు, కుమ్మరి నరేశ్, రాంబాబు, జాడి దుర్గారావు, పుష్ప, నర్సింగారావు, సమ్మయ్య, చందు, ఫకీర్, సాంబమూర్తి, సులోచన, కుమ్మరి శేఖర్, భాగ్య, సమ్మక్క, నర్సమ్మ తదితరులు చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జడ్పీ కోఆప్షన్ వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ప్రదీప్‌రావు, తాడూరి రఘు, ఎమ్డీ వలీబాబా, దన్నపునేని కిరణ్, సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, గుండెల శ్రీనివాస్, వావిలాల రాంబాబు, కొండాయి చిన్ని, ముంజ రాజేందర్, బట్టు రమేశ్, ఇజాజ్, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

### టూ వీలర్ మెకానిక్‌లు..

ములుగు రూరల్ : జిల్లా కేంద్రానికి చెందిన టూవీలర్ మెకానిక్ యూనియన్ సభ్యులు సోమవారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు పోచంపల్లి వారికకి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో నాగరాజు, భాను, నగేష్, అఫ్జల్, జమీర్, గోర్ పాషా, రాజ్‌కుమార్, సంపత్, శ్రీధర్, రమేశ్, శ్రీనివాస్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గండ్రకోట సుధీర్‌యాదవ్, నాయకులు యాకూబ్, పాషా, ఎంఎస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రానికి చెందిన వడపురం శ్రీనివాస్, పోలోజు వినోద్, ఎండీ రియాజ్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కోఆప్షన్ మెంబర్ యూనస్, నాయకులున్నారు.

### రెడ్డి సంఘం సభ్యులు..

గోవిందరావుపేట : మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆవరణలో సోమవారం ఆ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పింగిలి జయపాల్‌రె డ్డి ఆధ్వర్యంలో సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి సమ్మారా వు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ది సంక్షేమ పాలన అని, అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. 10 ఏళ్లలో ములుగు జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకుడు సీఎ కేసీఆర్ అని, మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కు అనూహ్య స్పందన లభిస్తున్నదని, ఏ ఇంటికి వెళ్లినా అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌ను మళ్లీ గెలిపిస్తామని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఇతర పార్టీల నుంచి భారీగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సాయికుమార్, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ హరిబాబు, నర్సింహనాయక్, భీమానాయక్, దేవానాయక్, సురేందర్, తలశీల ప్రసాద్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

### కాంగ్రెస్ కార్యకర్తలు

వెంకటాపూర్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొండం తిరుపతిరెడ్డితో పాటు 10 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా మాజీ ఎంపీ సీతారాం నాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, దగ్గు ప్రభాకర్, చీకుర్తి మధు తదితలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు శ్రీనివాస్

## ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం, నవంబర్ 20 : ఈ నెల 24న ములుగులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్, నాలుగు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ కోరారు. కన్నాయిగూడెం మండలంలోని 11 గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్‌చార్జిలతో ఏటూరునాగారంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా చేపట్టి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బూత్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రచారంలో పాల్గొనాలని, పది రోజులు శ్రమిస్తే తిరిగి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని శ్రీనివాస్ అన్నారు. సమావేశంలో పార్టీ కన్నాయిగూడెం మండలాధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగజ్యోతిని ఆదరించి గెలిపించాలి

- **బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం**
- **కారు గుర్తుకు ఓటేయాలని వినతి**

ములుగు రూరల్, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రజలు ఆదరించి గెలిపించాలని మాజీ మంత్రి చందూలాల్ తనయుడు, పీఏసీఎస్ డైరెక్టర్ అజ్మీరా ధరమ్‌సింగ్ కోరారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని 2వ ఎంపీటీసీ పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, నాయకులు బైకాని ఓదెలు, కాకి పురుషోత్తం, కోగిల మహేశ్, కనకం లింగమూర్తి, దూడబోయిన మహేందర్, భరత్, నాజర్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

### గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట : బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపును కోరుతూ మండలంలో ఆ పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. సోమవారం విద్యార్థి విభాగం నాయకులు ఉద్యమ కారుల సంఘం నాయకులతో కలిసి ప్రాజెక్టు నగర్, మొట్లగూడెం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్, రాజు, నరేందర్, ఉద్యమ కారుల సంఘం నాయకులు నామాల మురళి, సురేశ్, చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపూర్‌లో..

వెంకటాపూర్ : మండలంలోని నర్సాపూర్‌లో సోమవారం జడ్పీటీసీ గై రుద్రమదేవీఅశోక్‌తో కలిసి ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. లక్ష్మీదేవిపేటలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సూర్యనేని మురళీధర్‌రావు, సర్పంచ్ గట్టు కుమారస్వామితో కలిసి ప్రచారం చేశారు. నల్లగుంటలో సర్పంచ్ మందల సుచరితాశ్రీధర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, గోపాల్‌రావు, సాదా యాదగిరి, వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, ఎంపీటీసీ పోశాల అనితావీరమ ల్లు, కూరెళ్ల రామాచారి, సింగరగుంటపల్లి, ఇంచెంచెరువుపల్లి గ్రామాల్లో నర్సాపూర్ క్లస్టర్ ఇన్‌చార్జి ఆకిరెడ్డి వెంకటరామ్మోహన్‌రావు, రామంజాపూర్‌లో ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్మోహన్‌రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో అంతటి రాము, రాజయ్య, గ్రామ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.



ములుగు రూరల్ : ప్రచారంలో మాట్లాడుతున్న ధరమ్‌సింగ్

### కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బుట్టాయిగూడెంలో గ్రామ అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య, రాజబాబు, రాజు, లక్ష్మీపతి, సూరయ్య, నాగార్జున్, సమ్మయ్య, సూర్యారావు, భిక్షపతి, చిన్న మల్లయ్య, సత్యం, అంకులు, రమేశ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



కన్నాయిగూడెం : ప్రచారం చేస్తున్న శ్రేణులు